విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TEL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ ఆదివారం 22 జూన్ 2025 పేజీలు : 7 వేల : 2.00



## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం...




తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. డయాలసిస్ చేసుకునే పేషెంట్లకు పింఛన్ ఇవ్వడానికి సిద్ధం అయ్యింది.మే నెలలో 4021 మంది డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేసింది. డయాలసిస్ పేషెంట్లకు నెలకు ప్రభుత్వం రూ.2016 మంజూరు చేసింది. బీఆర్ఎస్ హయాంలో కేవలం 4011 మందికి మాత్రమే డయాలసిస్ పేషెంట్లకు ఆసరా పింఛన్లు వచ్చేవి. ఒక్క మే నెలలోనే అంతకు మంచి పెన్షన్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసింది. మంత్రి సీతక్క చొరవతో నూతన లబ్ధిదారులని ప్రభుత్వం ఎంపిక చేస్తోంది. మొదటగా డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లు మంజూరు చేయడానికి ఒకే చెప్పింది. త్వరలో హెచ్ఐవీ పేషెంట్లకు కూడా పెన్షన్లు ఇవ్వడానికి ఆమోదించింది. తమకు పెన్షన్లు మంజూరు చేయాలని ఇప్పటికే 13 వేల మంది హెచ్ఐవీ భాదితులు దరఖాస్తు చేసుకున్నారు. త్వరలో అన్నిరకాల నూతన పెన్షన్‌దారులను ఎంపిక చేసే ఛాన్స్ ఉంది. ఆర్థిక శాఖ అనుమతులను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కోరింది. అనుమతులు రాగానే నూతన పెన్షన్లు ఇవ్వనుంది. పింఛన్ల కోసం నెలకు రూ.993 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.

## తెలంగాణలో మరో భారీ మోసం...




తెలంగాణలో మరో భారీ మోసం. డబ్బులు రెట్టింపు ఇస్తామని ప్రజలను మోసం చేసిన వైనం.యాదగిరిగుట్ట, నారాయణఖేడ్, బుదేరాలో వెంచర్లు ఉన్నాయని, ఇందులో పెట్టుబడులు పెడితే రెండింతలు డబ్బులు ఇస్తామంటూ నమ్మించి నట్టేట ముంచారు.ఒకవేళ డబ్బులు ఇవ్వలేకపోతే ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేసిస్తామంటూ చివరికి కుచ్చుటోపీ పెట్టారు. మోసపోయామని గ్రహించిన బాధితులు సైబరాబాద్ కమిషనర్ ఆఫీస్ లో ఫిర్యాదు చేశారు. దీంతో ఏవీ ఇన్ ఫ్రా సంస్థ ఛైర్మన్ విజయ్ గోగులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.బై బ్యాక్ పేరుతో ఏవీ ఇన్ ఫ్రా సంస్థ ఏకంగా రూ.500 కోట్ల మోసానికి పాల్పడింది. పెట్టుబడి పెట్టిన వారికి డబుల్ అమౌంట్ ఇస్తామని ఊరించింది. ఒక వేళ డబ్బులు ఇవ్వకపోతే ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేస్తామని హామీ ఇచ్చింది. 18 నెలలకు 50 శాతం అదనంగా ఇస్తానని డబ్బులు వసూలు చేసింది. ఈ ప్రకటనలు చూసి ఆశపడ్డ బాధితులు పెద్ద మొత్తంలో ఇన్వెస్ట్ చేశారు. అలా 500 కోట్లు వసూలు అయ్యాయి. ఆ తర్వాత ఏవీ ఇన్ ఫ్రా సంస్థ చైర్మన్ తన అసలు రూపం బయటపెట్టాడు. అందరినీ నట్టేట ముంచేశాడు. రెండింతల డబ్బులు ఇచ్చే మాట అటుంచితే.. కనీసం కట్టిన డబ్బు కూడా వెనక్కి ఇవ్వడం లేదని బాధితులు వాపోతున్నారు."పెట్టుబడి పెట్టిన వారికి డబుల్ అమౌంట్ ఇస్తామని చెప్పారు. ఒకవేళ డబ్బు ఇవ్వలేకపోతే భూమి ఇస్తామని, మా పేరు మీద రిజిస్ట్రేషన్ చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు 18 నెలలకు 50 శాతం అదనంగా ఇస్తానని డబ్బు వసూలు చేశారు. కొన్నాళ్లకు మా డబ్బు గురించి అడిగితే మరో చోట ప్రాజెక్ట్ అంటూ మాట మార్చారు. నారాయణఖేడ్, యాదగిరిగుట్ట, బుదేరాలో వెంచర్లు ఉన్నాయని నమ్మించారు. చివరికి మేము మోసపోయామని తెలుసుకున్నాం" అని బాధితులు వాపోయారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## బీటెక్ స్టూడెంట్ అనుమానాస్పదంగా మృతి




బీటెక్ స్టూడెంట్ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన హనుమకొండ జిల్లాలో జరిగింది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు వరంగల్?జిల్లా నల్లబెల్లి మండలం లెంకలపల్లికి చెందిన బోయిని నాగరాజు(22), వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్?సెకండ్?ఇయర్?చదువుతున్నాడు. గురువారం తన ఫ్రెండ్ ఫంక్షన్ లో పాల్గొని రూమ్?కు వెళ్లాడు. కోమట్?పల్లి ఫ్లై ఓవర్?బ్రిడ్జి సమీపంలో రైలు పట్టాలపై శవమై కనిపించాడు. స్థానికులు సమాచారం అందించగా రైల్వే పోలీసులు వెళ్లి మృతుడి సెల్?ఫోన్ లోని నంబర్లకు కాల్?చేసి కుటుంబసభ్యులకు తెలిపారు. తమ కొడుకు ఆత్మహత్య చేసుకోలేదని, ఎవరో హత్య చేసి ఆత్మహత్యగా చిత్రికరించేందుకే రైలు పట్టాలపై పడేశారని తల్లిదండ్రులు వీరన్న, రమ అనుమానిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా.. నాగరాజు ములుగు మండలం మల్లంపల్లికి చెందిన యువతితో ప్రేమలో పడినట్లు ఫ్రెండ్స్ చెప్పారు. దీంతో నాగరాజు మృతి అనుమానాలకు తావిస్తుంది. రైల్వే పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను

### పరిశీలించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




ఉమ్మడి నల్గొండ జిల్లా మోతె మండలంలోని పైలెట్ గ్రామమైన విభళాపురంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. నిర్మాణంలో ఉన్నటువంటి పలు ఇళ్లల్లోకి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. గ్రామంలో మంత్రి కాలు పెట్టిన ప్రతి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులైన దంపతులకు కొత్త వస్త్రాలను అందజేశారు. టెక్నికల్ ప్రోబ్లమ్స్?తో బిల్లులు ఆలస్యం కాకుండా చూడాలని హౌసింగ్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆఫీస్? వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇందిరమ్మ హౌసింగ్? స్కీమ్? అనేది నిరంతర ప్రక్రియ అని పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి తెలిపారు. ఇల్లు రాలేదని ఆందోళన చెందాల్సిన పని లేదని వివరించారు. ప్రస్తుతం ఒక్కో నియోజకవర్గానికి మొదటి విడతగా 3,500 గృహాలు మంజూరు చేసినట్లుగా వివరించారు. నిరుపేదలకు అమలు చేసే సంక్షేమ పథకాల్లో కమీషన్లు రావని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా కమీషన్లు వచ్చే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారంటూ విమర్శించారు. ప్రస్తుతం అది ఏమైందో అందరికీ తెలుసని పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు చెప్పిన విధంగానే ధరణిని బంగాళాఖాతంలో కలిపామని చెప్పారు.

## రాష్ట్రవ్యాప్తంగా స్కూల్స్ పై పోలీసుల ప్రత్యేక ఫోకస్...



రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్కూల్స్ ఇప్పటికే తెచ్చుకున్న నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు స్కూల్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ముఖ్యంగా స్కూల్ కు పిల్లలను తీసుకెళ్లే బస్సులు, వాటికి సంబంధించిన ట్రాఫిక్ అంశాలపై హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక ఫోకస్ చేశారు.స్కూల్ ముగిసిన తర్వాత స్కూల్ పరిసరాల్లో ట్రాఫిక్ రద్దీ లేకుండా చేయటంతో పాటు స్కూల్ ఆవరణలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కొత్త ప్రణాళికలను ట్రాఫిక్ పోలీసులు సిద్ధం చేశారు.ఇందులో భాగంగా స్కూల్ బస్సు డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సిందిగా యాజమాన్యాలను కోరారు. ప్రతి స్కూల్ బస్సులోను తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను అమర్చాలని ఆదేశించారు. మరోవైపు స్కూల్ కు 200 మీటర్ల దూరంలో ఏదైనా ప్రమాదం జరిగితే స్కూల్ యాజమాన్యం పైన కేసు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. ఇటీవల కాలంలో స్కూల్ లు ప్రారంభమైన రెండు రోజుల్లోనే ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా చాలామంది స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్లో 14 మంది స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం మత్తులో స్కూల్ బస్సులు నడిపినట్లు గుర్తించారు.అలాంటి వారిపై ఎట్టి పరిస్థితుల ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. హైదరాబాద్‌లో స్కూల్ బస్సుల వల్ల సాయంత్రం వేళలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువ అవుతుండడం గుర్తించిన పోలీసులు స్కూల్ యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వీరు ఇచ్చిన సూచనల ఆధారంగా త్వరలోనే ట్రాఫిక్ కొత్త ప్రణాళికలను రూపొందించనున్నట్లు హైదరాబాద్ కమిషనర్ ఆనంద్ తెలిపారు.

## మానసిక వత్తిడిని అధిగమించడానికి యోగ దోహదం



**-సిఐ శివలింగం**

**జహీరాబాద్, జూన్ 21 (మన వార్త):** మానసిక వత్తిడి ని అధిగమించడానికి యోగా సాధన ఎంతో దోహద పడుతుందని జహీరాబాద్ పట్టణ వలయాధికారి (సిఐ) శివలింగం అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదర్శ విద్యాలయ లో జరిగిన కార్యక్రమంలో సిఐ ముఖ్య అతిథిగా పాల్గొని భరతమాత ఊహా చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పలు రకాల యోగా ఆసనాలు సాధన చేసి మాట్లాడారు. ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడి దరి చేరవద్దు అంటే ప్రతినిత్యం యోగా, ప్రాణాయామం, ఆసనాలు వేయడం వలన మానసిక ఉల్లాసం పెరుగుతుందని సూచించారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారు అవుతారని అన్నారు. కార్యక్రమంలో ఆదర్శ విద్యాలయ, ది గ్రీన్ అండ్ సీడ్స్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు శంకర్ పాటిల్, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి రావు, రాజేష్ జాజు, డాక్టర్ సురేష్ కులకర్ణి, నారాయణరెడ్డి, బరూర్ దత్తాత్రి ముదిరాజ్, సూర్యప్రకాష్, వెంకట్ రెడ్డి, సుభాష్ రావు, మధుసూదన్, సంగప్ప ముదిరాజ్, అర్చన శారద, ఆదర్శ్ విద్యాలయం విద్యార్థులు, సిబ్బంది, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ..



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 21 జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వెంకటాపురం కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్ పాల్గొని లబ్ధిదారులతో కలిసి ఈ సాయాన్ని అందజేశారు. అల్వాల్ డివిజన్‌కు చెందిన లబ్ధిదారులు:మాల ప్రకాష్ వినయ్ 15,500,జీఎన్ ప్రసాద్ 18,500,ముత్యాలమ్మ 25,500, వెంకటేష్ 19,500,వెంకటాపురం డివిజన్‌కు చెందిన లబ్ధిదారు:వెంకటరమణ 31,500,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, శరణ గిరి, యాదగిరి, మోసిన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలి



**హనుమకొండ జూన్ 21(మనవార్త ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు ఎలాంటి ఆంక్షలు షరతులు లేకుండా బిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బీసీ విద్యార్థుల పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ సాధనకై బీసీ జాక్ నాయకులు దారబోయిన సతీష్ ఆధ్వర్యంలో హనుమకొండ ఏకశిలా పార్కు నందు జరిగిన బీసీల సత్యాగ్రహ దీక్షను ఉద్దేశించి డాక్టర్ శేషు మాట్లాడుతూ బీసీ విద్యార్థులకు చెల్లించే ఫీజు రియంబర్స్మెంట్ పై ఆంక్షలు పెట్టి నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి ఆ హామీని అమలు చేయకుండా బీసీ విద్యార్థులను మోసం చేస్తుందని విమర్శించినారు. ఎంసెట్ లో పదివేల కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన బీసీ విద్యార్థులకు ప్రభుత్వం పూర్తి ఫీజు చెల్లించకుండా కేవలం 35 వేల రూపాయల ఫీజులు మాత్రమే చెల్లించటం వలన బీసీ విద్యార్థులకి ఫీజులు చెల్లించటం ఆర్థిక భారంగా మారి ప్రొఫెషనల్ సాంకేతిక విద్యకు దూరమవుతున్నారని అభిప్రాయపడినారు. బీసీ నాయకులు డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ని అమలు చేయకుండా బీసీలను మోసగిస్తుందని,తప్పుల తడక కులగణనతో బీసీలకు అన్యాయం చేసిందని,స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు సాధించడంలో వైఫల్యం చెందిందని,బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి 20 వేల కోట్ల రూపాయలు కేటాయించకుండా మోసం చేసిందని మంత్రివర్గంలో ప్రాధాన్యత లేని శాఖలు కేటాయించి ముగ్గురికి మాత్రమే మంత్రులుగా అవకాశం కల్పించి బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఉద్యమాల ద్వారా ఎలాగైతే దేశవ్యాప్తంగా కుల గణన సాధించామో భవిష్యత్తులో ఉద్యమాల ద్వారానే బీసీ సమస్యలను పరిష్కరించుకుందామని బీసీల డిమాండ్లను సాధించుకుందామని దీక్షా శిబిరంలో బీసీ నాయకులు తీర్మానించారు. బీసీల సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో బిసి నాయకులు చిన్నాల యశ్వంత్ యాదవ్,బండి డేనియల్, నేదునూరి రాజమౌళి, బుట్టి శామ్ యాదవ్,దారా జనార్ధన్,ఆకారపు మోహన్, కేడల ప్రసాద్,తాడిశెట్టి క్రాంతి, రాచకొండ ప్రవీణ్,వేణుమాధవ్ గౌడ్, డాక్టర్ తండు నాగయ్య,వంగపండ్ల నరేందర్,డాక్టర్ శ్రీనివాస్, కృష్ణకుమార్, హైమావతి,బేబీ, డాక్టర్ విజయ్ ప్రకాష్,శ్రీధర్ దామోదర్,గోగికార్,రవీందర్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు

## భారతదేశం యోగాను ప్రపంచానికి ఆధ్యాత్మిక వారసత్వంగా అందించింది



**మల్యాల, జూన్ 21(మన వార్త ప్రతినిధి)**

మల్యాల మండల బీజేపీ అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో శనివారం స్థానిక శ్రీ సాయి విద్యా మందిర్ స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. భారతీయ సనాతన ధర్మం ప్రపంచానికి అందించిన అపురూప కానుక యోగ అని బీజేపీ నాయకులు అన్నారు. యోగ ద్వారా మనస్సు శరీరాన్ని ఏకం చేస్తుందని శారీరక దృఢత్వాన్ని, మానసిక శాంతిని ఆత్మశుద్ధిని చేస్తుందని,యోగ అనేక రుగ్మతలను తొలగిస్తుందన్నారు. యోగాను ప్రతిరోజు కార్యక్రమం లాగానే అలవర్చుకోవాలని తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోడీ యోగాను విశ్వవ్యాప్తం చేసి నేడు దాదాపు 190 పైగా ప్రపంచ దేశాలు యోగాను అనుసరిస్తున్నాయన్నారు.. చైనా, అమెరికా, జపాన్ వంటి దేశాలు తమ పాఠశాలల్లో యోగాను ప్రవేశపెట్టాయన్నారు. వన్ ఎర్త్ వన్ హెల్త్,ప్రపంచ శాంతిని ప్రపంచం మొత్తం ఆరోగ్యంగా ఉండాలని కోరుకునేది భారతదేశం అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు విశ్వనాల దయానంద్, మాజీ ఎంపిటిసి కొణిదెల రాజన్న, నులుగొండ సురేష్. పిల్లి రాజశేఖర్. కిల్లేటి రమేష్. మహిపాల్ రెడ్డి. కొక్కెర మల్లేష్ యాదవ్. పోరెడ్డి రంజిత్. గడ్డం నడిపి మల్లేశం. కోను శ్రీనివాస్. గుండేటి గంగారం. నీలం రవి. రుత్త కిషన్. జిల్లాల రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మేధావుల వర్ధంతి వేడుకలు ... జయశంకర్ సార్, గూడ అంజన్నకు ఘన నివాళి...




**మల్కాజ్గిరి జిల్లా జూన్ 21 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** తెలంగాణ రాష్ట్ర ఆత్మగా భావజాలానికి మార్గదర్శకునిగా నిలిచిన మహానుభావుడు, ఉద్యమశిఖరం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 14వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను కృతజ్ఞతా పూర్వకంగా స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. సీ ఎల్. యాదగిరి మాట్లాడుతూ. తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి విస్తరించేందుకు తన జీవితాన్నే అంకితం చేసిన జయశంకర్, స్వరాష్ట్ర సాధనకు బలమైన బాట వేసిన వారిగా గుర్తిస్తూ విద్యార్థులు ప్రజా ప్రతినిధులు సామాజిక ఉద్యమకారులు ఆయన సేవలను తలచుకున్నారు. జయశంకర్ స్ఫూర్తితోనే రాష్ట్ర సాధన సాధ్యమైందని పలువురు నాయకులు వ్యాఖ్యానించారు. అలాగే ప్రజల మనసులను తన పాటలతో పట్టేసి తెలంగాణ పోరాటానికి జానపద గీతాల రూపంలో శక్తినిచ్చిన ప్రజల వాగ్గేయకారుడు గూడ అంజన్న 9వ వర్ధంతి సందర్భంగా కూడా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గద్దర్ అభిమానుల సంఘం అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ, జజ్జనక కళామండలి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, ఎస్సీ/ ఎస్టీ/ బీసీ //ముస్లిం ఫ్రంట్, బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఎస్సీ. ఎస్టీ. ఫెడరేషన్ – న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో నివాళులు జేజేలతో, పాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో అర్పించారు.

## ఐఐటి జెఈఈ ఫలితాలలో విజయ ఢంకా మోగించిన ఎస్.పి.ఆర్ స్కూల్



**హసన్ పర్తి జూన్21(మనవార్త ప్రతినిధి):** హన్మకొండ జిల్లా హసన్పర్తి మండలం 65వ డివిజన్ ఎల్లాపూర్ శివారులోని ఎస్.పి.ఆర్.స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో ప్రతిభా పురస్కారోత్సవం నిర్వహించడం జరిగింది. గత నెలలో వెలువడిన ఐ.ఐ.టి. జె.ఈ.ఈ. ఫలితాలలో ఎస్.పి.ఆర్. విద్యార్థులు జి. నిఖిత ముంబయి ఐఐటి టి. అభిరామ్ కాలికట్ ఐఐటి డి. సాకేత్ భువనేశ్వర్ ఐఐటి ఆర్. శివకుమార్ పాట్నా ఐఐటి డి. తేజస్విని కాలికట్ నిట్ జి. దీపిక జంషెడ్పూర్ నిట్ టి. వరుణ్ వరంగల్ నిట్ ఆర్. వర్షిత్ రూర్కెలా నిట్ ఇలా ఎంతో మంది విద్యార్థులు ఆలిండియాలో మంచి ర్యాంకులు సాధించి పలు ఐ.ఐ.టి. జె.ఈ.ఈ. కాలేజీలలో సీట్లు సాధించడం జరిగింది. ఇలాగే ప్రతి సంవత్సరం ఎంతో మంది విద్యార్థులు ఐ.ఐ.టి.జె.ఈ.ఈ. పరీక్షలలో విజయాన్ని సాధిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రతిభా పురస్కారోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వందేమాతరం ఫౌండర్ అధ్యక్షుడు రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో మానవ జీవన గమనాన్ని మార్చే ఏకైక సాధనం విద్యయని అలాంటి విద్యను అందించే పాఠశాల దేవాలయమని విద్యార్థులను బావిభారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులని అలాంటి ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలని గురుముఖత నేర్చుకున్న ప్రతి అంశం మనలో విశేషమైన జ్ఞానాన్ని అందిస్తుందని, అలాగే జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించాలని తల్లి ఒడి మొదటి బడి అని అలాంటి తల్లి మొదట సంస్కారం నేర్పి సమాజంలో గొప్పవాడిగా ఎదగాలని నేర్పిస్తుందని, తండ్రి అందుకు మార్గాన్ని సులభం చేస్తాడని అలాంటి తల్లిదండ్రులను మనం నిత్యం గౌరవించాలని దేశ రక్షణ కోసం తను ప్రాణత్యాగం చేయాల్సి వస్తుందని తెలిసి కూడా సైనికుడు పోరాడుతాడు ఎందుకంటే అతడు భారతీయుడుగా చావడం నా అదృష్టం అంటాడు. అలాగే గురుసేవ తల్లిదండ్రుల సేవ విశేషమైన ఫలితాన్ని ఇస్తుందని, విద్యార్థులైన మీరు ఈ ఎస్.పి.ఆర్.లో మానవీయ విలువతో కూడిన విద్యను నేర్చుకుంటూ మీ జీవితాలను తీర్చిదిద్దుతున్న పాఠశాల డైరెక్టర్ జగన్మోహన్ ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. తదనంతరం పాఠశాల డైరెక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలను బోధిస్తూ సంపూర్ణాంతర వికాసమే లక్ష్యంగా విద్యాబోధన చేస్తున్నామని నైతిక విలువలు పరోపకారగుణం విద్యార్థుల్లో పెంపొందిస్తున్నామని, ప్రతి సంవత్సరం ఎంతో మంది మన ఎస్.పి.ఆర్. విద్యార్థులు ఐ.ఐ.టి.జె.ఈ.ఈ.నీట్ పరీక్షలలో విజయాన్ని సాధిస్తున్నారని నీట్-2024 ఆల్ ఇండియా 2వ ర్యాంకు సాధించి ప్రతిష్టాత్మకమైన ఢిల్లీ ఎయిమ్స్ వైద్య విద్యను అభ్యసిస్తున్న శ్రీరామ్ నాయక్ తరహాలో ఎంతో మంది విద్యార్థులు ఇలాంటి ఫలితాలను సాధించడంలో మన పాఠశాలలో జరుగుతున్న బేసిక్ విద్యా విధానం విద్యార్థులకు ఎంతగానో ఉపయుక్తం అవుతుందని తెలియజేస్తూ, విద్యార్థుల అభివృద్ధికి బాటలు వేస్తున్న ఉపాధ్యాయబృంధాన్ని అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరిరావు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదవాలని, దేశభవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి, కేవలం యువకులైన విద్యార్థులకే సాధ్యమని, అలాంటి విద్యార్థులు దేశ పురోగమనానికి బాటలు వేస్తారని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడుప్సా నాయకులు జ్ఞానేశ్వర్, రాంబాబు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయమును సందర్శించిన దేవాదాయశాఖ అధికారులు



**కొడిమ్యాల:జూన్ 21 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయమును జిల్లా దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు, కొండగట్టు దేవస్థానం అర్చకులుసందర్శించి స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా దూప దీప నైవేద్యం ఆలయాలను గుర్తించుటకొరకు సెలెక్షన్ కమిటీ ఈ రోజు కొడిమ్యాల మండలంలో ఆలయాలను సందర్శించడం జరిగింది. అధికారులు, అర్చకులు నూతనంగా నిర్మించిన మన ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ దేవాదాయశాఖ అధికారులను, కొండగట్టు ఆలయ అర్చకులను సాదరంగా ఆహ్వానించి పండ్లు ప్రసాదాలను అందజేయడం జరిగింది.

## మంత్రివర్యులు అడ్లూరి కి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ , జూన్ 21 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేడు బాధ్యతలు స్వీకరిస్తున్న మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాజన్న ప్రసాదం అందజేసి కండువాతో సన్మానించారు. నేడు మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పట్ల వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ



**వేములవాడ జూన్ 21 (మన వార్త ప్రతినిధి కొమురవెల్లి సంతోష్ కుమార్)**

వేములవాడలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ఈరోజు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వజ్రాసనం, శశాంకాసనం, వృక్షాసనం, తాడాసనం, వక్రాసనం, చక్రాసనం వంటి విభిన్న యోగా ఆసనాలు చేశారు. అలాగే, ప్రాణాయామ సాధన ద్వారా లాభాలు తెలిపారు. యోగా ఆధారంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఈ దినోత్సవాన్ని మరింత అందంగా అలంకరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు నిత్యజీవితంలో యోగా ప్రాముఖ్యతను విశదీకరించడంతో పాటు, దినచర్యలో యోగాసనాలు, ప్రాణాయామం ద్వారా మానసిక ప్రశాంతతను, శారీరక ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో వివరించారు. విద్యార్థులకు ప్రత్యేకంగా కొన్ని ముఖ్యమైన సూచనలు ఇస్తూ, ఆరోగ్యం, ఏకాగ్రత, క్రమశిక్షణ వంటి గుణాలు యోగా ద్వారా పెంపొందుతాయని ప్రేరణ ఇచ్చారు. యోగా అనేది ఒక ప్రాచీనమైన భారతీయ సంప్రదాయం మాత్రమే కాకుండా సమగ్ర ఆరోగ్యానికి దోహదపడే సమర్థవంతమైన సాధనమని, దీన్ని ప్రతి ఒక్కరు తమ దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు.

## మడూర్ గ్రామంలో రెండవ రోజు నిర్వహించిన రెవెన్యూ సదస్సు...



**చిన్న శంకరంపేట**
**జూన్ 21 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండలం మడూర్ గ్రామంలో రెండో రోజు రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని స్థానిక తహశీల్దార్ మన్నన్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈనెల మూడో తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సులో భాగంగా మడూర్ రెవెన్యూ గ్రామం అతి పెద్ద గ్రామమైనందున ఒకరోజు దరఖాస్తుల స్వీకరణకు సమయం సరిపోకపోవడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండో రోజు కూడా నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ మన్నన్ మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 2530 మంది ప్రజలు రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోవడం జరిగిందని వీటన్నింటిని కూడా ఉన్నతధికారుల ఆదేశాల మేరకు పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజుతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు,

## కామారం తండా గ్రామంలో గ్రామ సభ నిర్వహించిన అధికారులు...



**చిన్న శంకరంపేట**
**జూన్ 21**
**(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

ధర్తి ఆబ జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ గిరిజన గ్రామాల అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా చిన్న శంకరంపేట మండలం కామారం తండా ఎంపిక కావడంతో కామరాం తాండ గ్రామం లో స్థానిక పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. పథకం ద్వారా వచ్చే గ్రామ అభివృద్ధి పనులు, వ్యక్తిగత అభివృద్ధి కోసం వచ్చే నిధులు వాటిపై అధికారులు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎంపీడీవో దామోదర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధర్తీ అభ జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పథకం లో భాగంగా కామారం తండాను ఎంపిక చేయడం జరిగిందని దీని ద్వారా గ్రామ అభివృద్ధి కోసం సిసి రోడ్లు, తాగునీటి సమస్య, విద్యుత్ సమస్య, తదితర అభివృద్ధి పనుల కోసం దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు, వ్యక్తిగత అభివృద్ధి కోసం సైతం నిరుపేదలు ఉన్నట్లయితే వారి ఇంటి నిర్మాణం కోసం, వ్యవసాయ అభివృద్ధి కోసం భూమి, తదితర వాటికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, వంటివి లేకున్నా వెంటనే దరఖాస్తు చేసుకుంటే అందివ్వడం జరుగుతుందని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్ తో పాటు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ దర్శన్, పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్ లు, నాయకులు మోహన్ నాయక్, స్వామి నాయక్, తదితరులు పాల్గొనడం జరిగింది

## రామాయంపేటలో ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు



**హాజరైన సీ.ఐ, ఎస్సై, వైద్యాధికారులు**
**రామాయంపేట**
**జూన్ 21**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**

రామాయంపేట మండల కేంద్రంలో శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట స్థానిక వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని వేడుకల్లో ఆయుష్ యోగ శిక్షకులు మద్దెల భరత్ యోగాసనాలపై అవగాహన కల్పించారు. సి.ఐ వెంకట్ రాజా గౌడ్ మాట్లాడుతూ పతంజలి మహర్షి ప్రపంచానికి యోగాను పరిచయం చేశారన్నారు. ప్రతిరోజు కొంత సమయం కేటాయించి ఆసనాలు వేయడం ద్వారా మనిషి ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. అనంతరం స్థానిక బాలికల గురుకులంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ధ్యానం, యోగాసనాలు వేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. తదనంతరం మెహర్ సాయి ఫంక్షన్ హాల్ లో జరిగిన యోగ డే ఉత్సవాల్లో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ లింబాద్రి, మండల వైద్యాధికారిణి హరిప్రియ, ఎంఈఓ శ్రీనివాస్,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, లయన్స్ అధ్యక్షులు దేమే యాదగిరి,విజన్ సంస్థ ఈడీ వంగరి కైలాస్,బిజెపి నాయకులు శంకర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రామ్ రెడ్డి, పుట్టి శ్రీనివాస్,సుంకోజు దామోదర్,పి.రాములు, సభ్యులు మధునాల స్వామిగౌడ్,నవాత్ నవీన్, శంకర్,రాజశేఖర్ రెడ్డి,తదితరులు ఉన్నారు. కార్యక్రమాల అనంతరం యోగ గురువు మద్దెల భరత్ ను నిర్వాహకులు శాలువ, మెమెంటోలతో సన్మానించారు.

## లార్డ్ వృద్ధాశ్రమంలో అన్నదానం




**హసన్ పర్తి బీమారం జూన్ 21(మనవార్త ప్రతినిధి):** గ్రేటర్ వరిధి లోని బీమారం పలివెల్పుల రోడ్డులో గల లార్డ్ వృద్ధాశ్రమంలో శనివారం బి. ఆర్. ఎస్ నాయకుడు జక్కుల రాజాకిషన్ రాధా కిషన్ వర్ధంతి సందర్భంగా ఆయన తండ్రి,సోదరుడు జక్కుల సమ్మయ్య,జక్కుల విజయకుమార్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ తన సోదరుడు రాజా కిషన్ ప్రతి వర్ధంతికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం వారితో కలిసి మమేకమై రోజు గడపడం ఆత్మ సంతృప్తినిచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ మిత్రులు తోట రమేష్,ఇంద్రాక్షి భార్గవ్,నేరెళ్ల మధుమోహన్,వంగల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం వేడుకలు...



**చిన్న శంకరంపేట**
**జూన్ 21**
**(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

11 వ యోగ అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకొని చిన్న శంకరంపేట మండలం మడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, వ్యాయామ ఉపాధ్యాయులు నరేష్ విద్యార్థులచే యోగాసనాలు చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ ప్రతి రోజు ఒక గంట చేస్తే తద్వారా ఎన్నో లాభాలు ఉన్నాయని మొదటగా భారత దేశంలో నిర్వహించిన యోగ ప్రస్తుతం ప్రపంచ దేశాలలో యోగ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, ప్రస్తుతం మనిషి తన బిజీ జీవితంలో శరీరానికి ఎలాంటి వ్యాయామం చేయకపోవడంతో షుగర్ బీపీ వంటి జబ్బులు వయసుతో సంబంధం లేకుండా రావడం జరుగుతుందని, యోగ ద్వారా ఇలాంటి జబ్బులను దూరం చేసుకోవచ్చని ఆయన తెలిపారు సంపూర్ణ ఆరోగ్యంగా సంపూర్ణ సంతోషంగా ఉండాలంటే యోగా తప్పనిసరి అని, వయసుతో సంబంధం లేకుండా ప్రతిరోజు ఒక గంట యోగా సాధన చేస్తే జీవితాంతం ఆనందంగా సంతోషంగా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని తెలిపారు,

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి...



**-డాక్టర్ అస్మా ఎంజిల్**

**జహీరాబాద్, జూన్ 21 (మన వార్త):** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ అస్మా ఎన్జిల్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధి రంజోల్ లో ఓ పెట్రోల్ బంకులో పని చేస్తున్న మహిళలను అస్మా అభినందించారు. పెట్రోల్ బంకులో వాహనాలకు పెట్రోల్ పోసే పని చేస్తున్న మహిళలను అస్మా పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఏ పనైనా చేయుటకు పిడికిలి బిగించిన రోజే ఆర్థిక ఎదుగుదల ప్రారంభమవుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న కట్టుబాట్ల వలన మహిళలు అన్ని పనులు చేయలేక ఆర్థికంగా కృంగిపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. మహిళలు అవకాశాలను అందిపుచ్చుకుని కుటుంభానికి అండగా, సమాజానికి ఆదర్శవంతంగా నిలువాలని పిలుపునిచ్చారు. మహిళలకు పని అవకాశం కల్పించిన పెట్రోల్ బంక్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సునిత, సరిత, రజిత, సుకన్య, మహిళ కాంగ్రెస్ నాయకురాలు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం...




**-సంపూర్ణ ఆరోగ్యంతోనే విధుల నిర్వహణ సక్రమంలి...**
**-జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్‌బి...**
**-జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఘనంగా యోగాడే...**

**జగిత్యాల జిల్లా: జూన్ 21 మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**

ప్రాచీన కాల చరిత్ర కలిగిన యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం దాగివుందని ఇటీవలే ప్రపంచ దేశాలే గుర్తించడం తోనే అంతర్జాతీయ యోగా దినోత్సవం గా కీర్తించబడుతోందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో జిల్లా ఎస్పి, పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ యోగ విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్ణిస్తూ, మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలం యోగ అని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించ వచ్చన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చన్నారు. ఇందులో ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు. యోగాతో మనదేశానికి ప్రపంచంలో ఒక మంచి గుర్తింపు వచ్చిందని, ఇది ప్రతీ భారతీయుడు గర్వపడే అంశం అని కొనియాడారు. యోగతో జరిగే లాభాలను గుర్తించి అనుసరించాలన్నారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటంతో తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవలందించగలమని అన్నారు. మిగతా వ్యాయామాల లాగా కాకుండా, ఎక్కడైనా, ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం యోగతోనే సాధ్యం అని అన్నారు. యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు. అధికారులు, సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టయిల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీలు రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్ , శ్రీధర్, రామ్ నరసింహా రెడ్డి, అనిల్ కుమార్, సుధాకర్, కరుణాకర్, రవి, సురేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిరోజు యోగ చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు



**చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి**
**చేగుంట జూన్ 21 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

ఈరోజు 11వ ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని చేగుంటలోని శ్రీ శుభమస్తు ఫంక్షన్ హాల్ లో జరిగిన యోగ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు ప్రతి ఒక్కరు కచ్చితంగా యోగాను అభ్యసించాలని ఆయన కోరారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల మనిషిలోని 600 కండరాలు, 206 ఎముకలు, 72,000 నాడులతో పాటు మానవ శరీరంలోని ప్రతి అవయవం ఉత్తేజం పొంది సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడానికి వీలు ఉంటదని ఆయన అన్నారు. ప్రతి క్రీడకు కూడా మూలం యోగానే అని ఆయన అన్నారు. చిన్నప్పటి నుంచి యోగా చేయడం అలవాటు చేసుకునీ ఆచరిస్తే ఏ రోగాలు దరి చేరవని, అలాగే మనతోపాటు మన ఇంట్లోని కుటుంబ సభ్యులందరితో యోగా చేసినట్టు చూడాలని దాని ద్వారా సంపూర్ణ ఆరోగ్యమైన కుటుంబం తయారవ్వడమే కాకుండా మంచి వాతావరణం ఏర్పడుతుందని ఆయన అన్నారు. మెదక్ జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కర్ణం గణేష్ రవికుమార్ మాట్లాడుతూ యోగాకు ఆద్యుడు పరమశివుడని తరువాత మునులు మహర్షులు దీనినీ ఆచరించే వారిని ఐదువేల సంవత్సరాల పూర్వం పతంజలి మహర్షి యోగాను ప్రపంచానికి అందించారని దానిలో భాగంగానే అష్టాంగ యోగానీ రచించాడని దానిని ఎనిమిది భాగాలుగా చేసి యమ, నియమ, ఆసన, ప్రత్యహార,ప్రాణాయామ, ధారణ, ధ్యాన, సమాధి నియమాలను ఆచరించి ఇప్పుడున్న మనకు అందించారని, అలాగే ఇప్పుడున్న కాలుష్య ప్రపంచంలో ప్రతిదీ కలుషితమైందని పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహారం ఇలా అన్నీ కలసితమైనవి కాబట్టి కచ్చితంగా ప్రతిరోజు యోగాతో పాటు ప్రాణాయామం షట్క్రియలు, ముద్రలు చేయాలని ఆయన కోరారు. వీటిని రోజు ఆచరించడం వల్ల ఇప్పుడు వస్తున్న రోగాలు అయినటువంటి బిపి, షుగర్, క్యాన్సర్ నడుమునొప్పి మోకాళ్ళ నొప్పి, తలనొప్పి ,అజీర్తి,హస్తమా లాంటి అనేక రోగాలకు యోగా దివ్య ఔషధమని ఆయన అన్నారు. మిగతా క్రీడల్లో కాకుండా యోగాకు పెద్దగా గ్రౌండ్ గాని వస్తువులు గాని అవసరం ఉండవని మూడు గజాల అడ్డం, ఆరు గజాల పొడవు స్థలం ఉండి గాలి వెలుతురు ఉన్న చోట సూర్యోదయం వెలుగులో సాయంత్రం సూర్యస్తమ సమయంలో యోగ చేసుకోవడానికి చాలా అనువుగా ఉంటుందని, ఇప్పుడు యోగాను స్పోర్ట్స్ కోటాలో చేర్చడం వల్ల ఉద్యోగ, ఉపాధి, ఉన్నత చదువులకు రెండు శాతం స్పోర్ట్స్ కోట కింద పనిచేస్తుందని ఆయన అన్నారు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మెదక్ జిల్లా 27 సార్లు ఓవరాల్ ఛాంపియన్షిప్ గా నిలిచిందని అలాగే ఇప్పుడున్న క్రీడాకారులు ప్రతినిత్యం చేగుంటలోని శ్రీ కార్తవీర్యా యోగాశ్రమంలో ఉదయం ఆరు గంటల నుంచి ఏడున్నర గంటల వరకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని దీనిని యోగ సాధకులు అందరూ సద్వినియోగం చేసుకొని మళ్లీ మెదక్ జిల్లాకు పూర్వవైభవం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎస్సై శ్రీ చైతన్యకుమార్ రెడ్డి చేగుంట మండల ఎంఈఓ నీరజ, చేగుంట జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ పీడీ శారద, మనోహర్, చాట్ల సంతోష్ ,పెంట గౌడ్,ప్రశాంత్, శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, వంజరి రమేష్ ,రాములు, శంకర్, వెంకటేష్,సుభాష్, కటిక రమేష్,శేఖర్,ఆర్,ఎస్,ఎస్ వెంకటేష్, శివ శ్రీ కృష్ణవేణి,రిషి,జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినిలు,విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతారం పాఠశాలలో ఘనంగా యోగ దినోత్సవం..



**ఇల్లంతకుంట జూన్ 21 (మన వార్తా ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం రోజున ఉపాధ్యాయులు,విద్యార్థులు యోగ సాధన చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు కే.జమున,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ,సభాధ్యక్షత వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఒత్తిడిని జయించాలంటే యోగ ద్వారానే సాధ్యపడుతుందన్నారు. అనంతరం విద్యార్థుల చేత ప్రాణాయామం,ధ్యానం,యోగాసనాలు సూర్య నమస్కారాలు చేయించి వాటి ప్రాముఖ్యతను వాటి వల్ల శరీరానికి జరిగే ఉపయోగాలను క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి మేడం,ప్రవీణ్ కుమార్ సార్,కవితా మేడం,నరసయ్య సార్,రమాదేవి మేడం,లావణ్య మేడం,కుద్దుస్ సార్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్జిపూర్ పాఠశాలలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం..



**ఇల్లంతకుంట జూన్ 21 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వెల్దిపూర్ గ్రామం వెల్దుపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజున అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాద్యాయులు,విద్యార్థులు యోగ సాధన చేయడం జరిగినది. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మినారాయణ,సీపీఎస్ ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ,స్వామిరెడ్డీ,మధు,రాజిరెడ్డి,కుమారస్వామి,అరుణ,అనురాధ విద్యార్థిని,విధ్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ బోర్డు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేయాలి



**– బోర్డుపై అధికారుల పేర్లు ఫోన్ నెంబర్లు కార్యాలయం బయట ఏర్పాటు చేయండి...**

**– సామాన్య ప్రజలకు వజ్రాయుధం లాంటిది...**

**– ఆర్టిఐ చట్టం ఆక్టివిటీస్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు జి. రవికుమార్...**

**దేవరకద్ర ప్రతినిధి,జూన్21(మన వార్త జి.రవికుమార్)**

సమాచార హక్కు చట్టం –2005 బోర్డు మండలంలో మరియు గ్రామంలో తప్పనిసరిగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని ఆర్టిఐ చట్టం ఆక్టివిటీస్ ఫోరమ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్ తెలిపారు. ఈ మేరకు వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలంలోఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయం మరియు ఎంఈఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు వ్యవసాయ అధికారి కార్యాలయం వివిధ శాఖ అధికారులకు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం–2005 పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి రూపొందించబడింది. ఈ చట్టం ద్వారా,పౌరులు ప్రభుత్వ కార్యకలాపాల గురించి తెలుసుకోవచ్చు మరియు అవినీతిని అరికట్టవచ్చు అని కోరారు. ఈ చట్టం ప్రజల్లో ప్రశ్నించేతత్వాన్ని పెంచడమే సమాచార హక్కు చట్టం 2005 సూచిస్తుందని అన్నారు. కావున ఆర్టిఐ చట్టం ప్రకారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బోర్డులు ఏర్పాటు చేసి దానిపై సమాచార అధికారి,సహాయ సమాచార అధికారి,అప్పిలేట్ అధికారి పేర్లు,ఫోన్ నెంబర్లు రాయించి ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సామాన్యులు చట్టానికి లోబడి ఏ సమాచారాన్ని అయినా పొందే అవకాశం కల్పించిందని సూచించారు. సామాన్యునికి వజ్రాయుధం లాంటి చట్టమైన సమాచార హక్కు చట్టమని అన్నారు. కావున బోర్డు లేని కార్యాలయంలో ఇప్పటికైనా జిల్లాలోని ఆయా శాఖల అధికారులు సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేసి సామాన్యులను చైతన్యవంతులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండల అధ్యక్షుడు మహమ్మద్ పాషా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రోజు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**–జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ...**

**జగిత్యాల జిల్లా: జూన్ 21 మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**

ప్రతి రోజు యోగా సాధన తోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని అయ్యుష్, జిల్లా స్పోర్ట్స్ ఆథారిటి ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా తీసుకొంటున్న ఆహారం తో చిన్న వయస్సులోనే రోగాల భారిన పడుతున్నారన్నారు. పాతకాలంలో యాభై ఏండ్లు దాటినా ఎటువంటి వ్యాధులు లేకుండా సంపూర్ణ ఆరోగ్యం తో జీవించారన్నారు. నేటి పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని ముప్పై ఇదేండ్లకే షుగర్, బిపి ల భారిన పడుతున్నారన్నారు. సంపూర్ణ ఆరోగ్యం తో జీవించాలంటే మన జీవితంలో ప్రతి రోజు యోగా ను చేర్చాలన్నారు. అప్పుడే సంపూర్ణ ఆరోగ్యం తోపాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్డివో మధుసూదన్ తోపాటు జిల్లా స్థాయి అధికారులు, ఇతర ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగా తో ఆరోగ్యంతో పాటు సర్వం సాధించవచ్చు



**–తూప్రాన్ లో ఘనంగా యోగా దినోత్సవం...**

**నమో పిలుపుతో కదిలిన సర్వజనులు**

తూప్రాన్, జూన్,21.(మన వార్త ప్రతినిధి, పి. ఆంజనేయులు గౌడ్)యోగా తో ఆరోగ్యంతో పాటు సర్వం సాధించవచ్చు అని పలువురు వక్తలు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం తూప్రాన్ లో ఘనంగా యోగా దినోత్సవాన్ని నమో పిలుపుతో సర్వజనులు కదిలి విశాలమైన ప్రాంగణంలోకి చేరుకొని లయబద్ధంగా యోగా విన్యాసాలు చేశారు. షిర్డీ సాయి సేవా ట్రస్ట్ భవన్ లో జగదీశ్వర్, మహంకాళి దేవాలయం వద్ద అర్.ఎస్.ఎస్ స్వయం సేవకులు, గీతా కాలేజి వద్ద సి.ఐ రంగ కృష్ణ, తూప్రాన్ ఎస్.ఐ శివానంధాం, మనోహరాబాద్ ఎస్.ఐ సుభాష్ గౌడ్, శివ్వంపేట, వెల్దుర్తి ఎస్.ఐ లు ,పోలీసులు లీవ్ ఆఫ్ ఆర్ట్ టీచర్ లక్ష్మి, ఆధ్వర్యంలో, ఆయుర్వేదాసుపత్రి వద్ద డాక్టర్ సచిన్ చంద్ర, ఇలా ప్రతి స్కూల్ వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ యూనివర్సిటీ లో ఘనంగా యోగా దినోత్సవం



**హసన్ పర్తి జూన్ 21(మనవార్త ప్రతినిధి):**డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నిర్వహించిన

11 వ ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం రోజు జూన్ 21 న దింట్లో ముఖ్యంగా డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డా.పి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యోగ అనేది మనసు శరీరం యొక్క కలయిక ప్రతి ఒక్కరు రోజు వారీ జీవితంలో లో ఒక గంట సమయం యోగ కి కేటాయించడం వల్ల అనేక లాభాలు ఉంటాయని ఆరోగ్యాన్ని చక్కబరుచుకోవచ్చు అన్నారు,అలాగే ఇంజినీర్ చేసే విద్యార్థులు రోజు లాప్టాప్ ముందు ఫోన్ ముందు కష్టపడ్తున్నారని స్ట్రెస్ కి గురి కాకుండా ప్రాణాయామం మెడిటేషన్ చేయడం చాలా ముఖ్యం అని తెలిపారు. యోగ ట్రైనర్ అయిన సరిత మాట్లాడుతూ చిన్న నుండి పెద్ద వరకు ప్రతి ఒక్కరికి యోగ అనేది అవసరం యోగ చేయడం వల్ల ఆరోగ్యాన్ని మానసికంగా శారీరకంగా కాపాడుకోవచ్చు అని తెలుపుతూ ఇంజనీర్ విద్యార్థులకి యోగ చూపించారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు సతీష్, సమ్మయ్య,రవి,అమూల్య, మాధవి,శంకర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మన ప్రాచీన జ్ఞాన సంప్రదాయానికి నిదర్శనం యోగ



**హసన్ పర్తి జూన్ 21(మనవార్త ప్రతినిధి):**అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల హసన్ పర్తి యందు అంతర్జాతీయ యోగా దినోత్సవం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ గౌరవ అతిథులుగా యోగాచార్యులు తోపుల రమేష్ మేకల హరిశంకర్ లుహాజరైనారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి ముఖ్య అతిథులు గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి యోగా మన భారతీయ జీవన విధానంలో భాగమని రుషులు మహర్షులు వేద కాలము నుండి యోగాభ్యాసము చేసి సంపూర్ణ ఆరోగ్యంగా వందల సంవత్సరాలు జీవించారని అటువంటి యోగాను పతంజలి మహర్షి ఒక శాస్త్రంగా రూపొందించి మనకు అందించినారని తెలిపినారు యోగా ద్వారా మనసు శరీరము అనుసంధానము ఏర్పడి జీవనశక్తి ఉద్భవిస్తుందని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా తోడ్పడుతుందని తెలిపినారు 1893 వ సంవత్సరంలో అమెరికాలో జరిగిన ప్రపంచ మత మహాసభ సందర్భంగా స్వామి వివేకానంద రాజయోగం గురించి విస్తృతంగా ప్రచారం చేసినారని మన ప్రధానమంత్రి గారు 2014 డిసెంబర్ 10న జరిగిన ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో యోగా ప్రాశస్త్యాన్ని వివరించడం ద్వారా ఐక్యరాజ్యసమితి జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించడం జరిగింది. ఆ విధంగా మనకే ప్రత్యేకమైన భారతీయ యోగా జీవన విధానం ప్రపంచవ్యాప్తమై ప్రపంచ ప్రజలందరూ యోగాను అభ్యసిస్తున్నారని ఇది మనందరికీ గర్వకారణమని విద్యార్థులు అందరూ కూడా రోజు యోగాను అభ్యసించి పరిపూర్ణమైన ఆరోగ్యవంతులై ఉన్నత చదువులు చదవాలని కోరినారు పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారావు కరుణ మాట్లాడుతూ ఈ సంవత్సరము అంతర్జాతీయ యోగా దినోత్సవం అంశము మన భూమి యోగ మన ఆరోగ్యం మన పాఠశాలలో గత పది సంవత్సరముల నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని ఇది 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం అని ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడిని అనుసరించి ఆరోగ్యం ద్వారా ఏదైనా సాధించవచ్చునని అతి ప్రాచీనమైన మన భారతీయ సంస్కృతిలో భాగమైన యోగాను మనందరం అభ్యసించి ఆరోగ్య భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చినారు మన పాఠశాలలో ప్రతిరోజు మూడుసార్లు మానసిక వికాసానికి మెడిటేషన్ చేయిస్తున్నామని విద్యార్థులు అందరూ కూడా భావి భారత పౌరులుగా ప్రతిరోజు యోగాను అభ్యసించి శారీరక మానసిక ఆరోగ్యవంతులై ఉన్నత చదువులు చదివి దేశ అభివృద్ధికి తోడ్పడాలని కోరినారు అనంతరం యోగా గురువులు తోపుల రమేష్ మేకల హరిశంకర్ గారు ఉపాధ్యాయులు విద్యార్థులచే యోగాసనాలు ధ్యానం చేయించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు,ఏ.వెంకట్,పి వెంకటేశ్వర్లు, ఈ.ప్రవీణ్, రాధాకుమారి,అరుణ, సుచిత్ర, సిహెచ్ సంధ్య,జి.సంధ్య,ఎల్. సరిత,గీత,దేవిక ప్రవళిక మౌనిక సుధారాణి లావణ్య భవాని పాల్గొన్నారు

## జిల్లా కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు....



**–జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ , జిల్లా న్యాయ శాఖ , భువనగిరి న్యాయవాదుల సంఘం , ఆర్ట్ అఫ్ లివింగ్ సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రోజు జిల్లా కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగ దినోత్సవం , న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించబడినది. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు , మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా , ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి , భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వి. వి. గౌడ్ , ఉపాధ్యక్షులు రేణుక , ముఖ్య కార్యదర్శి బోల్లేపల్లి కుమార్ , న్యాయవాదులు , న్యాయశాఖ ఉద్యోగస్తులు మరియు ఇతరులు పాల్గొన్నారు. యోగ కార్యక్రమ గురూజీలుగా గడ్డం శ్రీనివాస్ , పబ్బతి సురేందర్ , ఆముద బాలరాజులు కార్యక్రమంలో పాల్గొన్న అందరితో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ యోగాసనాలు వేసి అందరు ఆరోగ్యాన్ని కాపాడు కోవటం ప్రతి ఒకరి బాధ్యత అని , ఒత్తిడిని తగ్గించుకొని మనుగడ సాగించేలా అలవాటు చేసుకోవాలని , సంపద కూడబెట్టిన ఆరోగ్యం సరిగ్గా చూసుకోకపోతే జీవితం ప్రశ్నర్ధాకమవుతుందని , న్యాయ సేవలు మరింత చేరువలో ప్రజలకు అందేలా , మనిషి నాగరికత అభివృద్ధి చెందాలంటే చట్టం ప్రకారం నడుచుకోవాలని , విస్మరిస్తే అంతా నష్టమేనని , మానసిక రుగ్మతలకు దారి తీస్తుందని కరోనా కాలం మనకు ఒక గుణపాఠమని తెలిపి యోగ కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా నిర్వహించినందుకు బోధకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా మాట్లాడుతూ మానసిక ప్రశాంతత అలవర్చుకుంటే , ఎంతటి చిక్కు సమస్య అయినా మనలో మనకే జవాబు దొరుకుతుందని , యోగ నేటి పరిస్థితులలో తప్పనిసరి అని తెలిపారు. యోగ టీచర్లు శ్రీనివాస్ , సురేందర్ , బాలరాజులు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే మనకు మనము ఏమిటో తెలుసుకోవాలని మన ఇంద్రియాలను మన ఆదీనంలో ఉంచుకుంటే మనము అన్నింటిని జయించవచ్చని , దీనికి పరిష్కారం యోగ , ధ్యానం అలవర్చుకోవాలని తద్వారా అందరు ప్రశాంతంగా జీవించవచ్చని తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరగా పరిష్కరించాలి...



**-సంబంధిత అధికారులను ఆదేశించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య...**
**-పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వివిధ శాఖలలో ఉన్న ఎస్సీ , ఎస్టీ పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని ఎస్సీ , ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి. వెంకటయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. తొలుత ఎస్సీ , ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంటయ్య పోలీస్ శాఖ వారిచే వందన స్వీకారం స్వీకరించారు. శనివారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎస్సీ , ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి.వెంకటయ్య , జిల్లా కలెక్టర్ హనుమంతరావు , డి.సి.పి అక్షాంక్ష్ యాదవ్ , కమిటీ సభ్యుల లతో కలసి వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఎస్సీ , ఎస్టీ సబ్ ప్లాన్ , వివిధ శాఖల ద్వారా ఎస్సీ , ఎస్టీ వర్గాలకు వెచ్చిస్తున్న నిధులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఎస్సీ , ఎస్టీల సమస్యల పట్ల అధికారులు మానవతా దృక్పథంతో పని చేసి ప్రజలకు నాయ్యం జరిగేలా చూడాలన్నారు. మానవ సేవయే మాధవ సేవగా ఆత్మగౌరవంతో పని చేయాలన్నారు. వివిధ శాఖలకు కేటాయించిన వాటాలకు అను గుణంగా నిధులు ఖర్చు చేయాలని అధికారులకు సూచించారు. కుల ధ్రువీకరణ పత్రాలు , తదితర జారీ చేసే విషయంలో అలసత్వం వహించరాదన్నారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ , రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యులు జిల్లా శంకర్ , రాంబాబు నాయక్ , రేణుకుంట్ల ప్రవీణ్ , కొనకాటి లక్ష్మీనారాయణ , జడ్పీ సీఈవో శోభ రాణి , భువనగిరి , చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి , శేఖర్ రెడ్డి , జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి శ్యాంసుందర్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ( ఇంచార్జ్ గిరిజన సంక్షేమ శాఖ) అధికారి నాగిరెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు...



**-ఆరోగ్యకరమైన జీవితం గడపాలంటే ప్రధాన మార్గం యోగ ఒక్కటే...**
**-మనస్సుకి శరీరానికి శక్తినిచ్చేది యోగ...**
**-జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఆరోగ్యకరమైన జీవితం జీవించాలంటే ప్రధాన సూత్రం యోగ అని , శరీరానికి , మనస్సుకి శక్తినిచ్చేదే యోగా అని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు. శనివారం రోజు అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ యోగ దినోత్సవా న్ని జిల్లా ఆరోగ్యం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వీరా రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ఇందుకోసం యోగ ఎంతగానో దోహద పడుతుందన్నారు. జిల్లా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని యోగను ప్రతీ ఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు. నిత్యజీవితంలో ప్రతీ ఒక్కరు విధిగా యోగ ను అలవాటు చేసుకోవాలని , దానివల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు రావన్నారు. యోగ శారీరక , మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహాయ పడుతుందని , యోగ ఆసనాలు చేయడం వల్ల ఒత్తిడి తగ్గి..ఏకాగ్రత , రోగనిరోధక శక్తి కూడా పెంచుతుందన్నారు. అనేక శారీరక , ఆరోగ్య ప్రయోజనాలను అందించే యోగ అందరి జీవితంలో ఒక భాగం కావాలన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో ఏదైనా సాధించవచ్చని..వయస్సు తో సంబంధం లేకుండ ప్రతీ ఒక్కరు. యోగ కోసం రోజులో కొంత సమయం కేటాయించాలిసిన అవసరం తప్పకుండ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి , జిల్లా వైద్య అధికారి మనోహర్ , యువజన యూత్ వెల్ఫేర్ అధికారి ధనంజనేయులు , వివిధ శాఖలకు చెందిన అధికారులు, పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించాలి..




**జమ్మికుంట, జూన్ 21( మన వార్త ప్రతినిధి)బీ**

ప్రైవేట్ విద్యా సంస్థలలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 100శాతం రాయితీ కల్పించాలని కోరుతూ జిల్లా విద్యాధికారి జారీ చేసిన సర్కులర్ కాపీని, వినతి పత్రాన్నిమండల విద్యాధికారిని హేమలత కు శనివారం తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్(టిడబ్ల్యూజేఎఫ్) కమిటీ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల యోహన్, ఏ బూసి సంపత్, లు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న విలేకరుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నూరు శాతం రాయితీ కల్పించాలని జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి వినతిపత్రం ఇవ్వగా వెంటనే స్పందించి సర్కులర్ జారీ చేశారని తెలిపారు. జిల్లా అధికారి జారీ చేసిన సర్కులర్ ను జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ విద్యా సంస్థల్లో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనేక సంవత్సరాలుగా ఎలాంటి జీతభత్యాలు లేకుండాప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఎంతో కృషి చేస్తున్న జర్నలిస్టులకు విద్యాశాఖ జారిచేసిన సర్కులర్ ఎంతో దోహదపడుతుందని, ప్రతి పాఠశాలలో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ వంద శాతం రాయితీ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దొడ్డే రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎండి ఖాజా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**హనుమకొండ జూన్ 21(మనవార్త ప్రతినిధి ):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాల నమోదు పెరగాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,వివిధ సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థుల నమోదు శాతం,రవాణా సదుపాయం,గురుకుల కళాశాలల్లో ఏర్పాటు చేయాల్సిన వసతుల కల్పనపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలల్లో ఎంతమంది విద్యార్థులు చేరారు,ఇంకా ఎంత మంది చేరనున్నారు,ఏయే కళాశాలల్లో ఎంత మంది విద్యార్థుల సంఖ్య ఉంది, ఎంత మంది బోధనా సిబ్బంది ఉన్నారు, గురుకులాల్లో గత విద్యా సంవత్సరంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు,జూనియర్ కళాశాలలకు సమీపంలో ఎన్ని గురుకుల హాస్టల్స్ ఉన్నాయి, కళాశాలలకు బస్ సౌకర్యాలు ఉన్నాయా అని అధికారులు, ప్రిన్సిపాల్స్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండాలని అన్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి కళాశాలలకు సమీపంలో ఉన్న హాస్టల్స్ లో ఇంకా సీట్లు పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఏయే కళాశాలల్లో చేరారనే వివరాలను తనకు వారం రోజుల్లో నివేదికను అందజేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోపాల్ మాట్లాడుతూ జిల్లాలో 9 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయని తెలిపారు. జూనియర్ కళాశాలల్లో ఇప్పటి వరకూ 1867 ప్రవేశాల సంఖ్య నమోదైయిందన్నారు. ఇంకా నమోదు శాతం పెరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ వెల్ఫేర్ డిడి నిర్మల,ట్రైబల్ వెల్ఫేర్ డిడి ప్రేమ కళ,బీసీ వెల్ఫేర్ డిడి లక్ష్మణ్,ఆర్టీసీ ఆర్ ఎం ధరమ్ సింగ్,ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం



**శంకరపట్నం:జూన్21(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

యోగ సాధనతో మనుషులకు సంపూర్ణ ఆరోగ్యం అందుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రావణ్ కుమార్ అన్నారు. శంకరపట్నం మండలం కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,మోడల్ స్కూల్ లో అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు,ఉద్యోగులకు యోగాసనాలు వేయించారు. మండలంలోని కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాకర్స్ అసోసియేషన్, ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ దినోత్సవం వేడుకల్లో యోగ గురువు గోపు శ్రీనివాస్ రెడ్డి యోగాసనాలు వేయించారు.మండల వ్యాప్తంగా యోగ దినోత్సవ వేడుకలు జరిగాయి.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం...



**-ఎంఐఎం మండల అధ్యక్షులు ఎండి అఫ్రోజ్...**

**పెబ్బేరు.జూన్ 21(మన వార్త ప్రతినిధి ఎద్దుల శివరాజు)**

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని పేద ముస్లిం కుటుంబానికి శుక్రవారం ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్ ఆర్థిక సాయం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. పేద ముస్లిం మహిళ కూతురు వివాహానికి ప్రత్యేక చొరవతో మోమినిన్ చారిటబుల్ బండ్లగూడ (హైదరాబాద్)ట్రస్ట్ ద్వారా అమ్మాయి వివాహానికి సంబంధించిన పెళ్లి సామాగ్రిని ఆ కుటుంబానికి అందించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సామాగ్రిని అందించి వారి కుటుంబానికి అండగా నిలిచిన ఎంఐఎం పార్టీ నాయకులకు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు జాకీర్,జయరాజ్, అమేర్,సమీర్,ఇర్ఫాన్,మధు తదితరులు పాల్గొన్నారు

## బనకచర్ల ప్రాజెక్టును కేంద్రం అడ్డుకువాలి...



**–యువసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక బాబు జగ్జీవన్ చౌరస్తాలో శివ సేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజు దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రేయజనాలుకు విరుద్ధంగా బనక చర్ల ప్రాజెక్టు ప్రతి పదన చేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాజెక్టు కట్టడం అన్యాయం అని తెలిపారు. 2014 పునర్ విభజన చట్టం వ్యతి రేకంగా చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయానికి బనకచర్ల ప్రాజెక్టును కేంద్రం అడ్డుకోవాలని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ కేంద్రానికి డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ , బర్రె జహంగీర్ పాల్గున్ని వారికి సంగిభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ , బాల మల్లేష్ , శేఖర్ , సతీష్ , సత్యనారాయణ తదితరులు పాల్గున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగా కార్యక్రమం...



**గంభీరావుపేట జూన్ 21 మన వార్త ప్రతినిధి.**

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేట లో కళాశాల ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి , అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పాక ధర్మపురి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమమును నిర్వహించడం జరిగింది , ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశంలో పుట్టి ప్రపంచ నలుమూలలో విస్తరించి ఈరోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం గా అవతరించిన యోగా ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ప్రతిరోజు యోగాసనాలు చేయడం ద్వారా మానసిక ఒత్తిడి నియంత్రణకు,శారీరకంగాను, ఆధ్యాత్మికంగాను ఉత్తేజతంగా మారి ఆరోగ్యవంతమైన సమాజం రూపొంది తద్వారా దేశ ప్రగతికి తోడ్పాటు అందిస్తుందని వివరించారు. ఇవాళ ప్రపంచంలోని అనేక దేశాల ప్రజలు యోగాసనాలను తమ నిత్య జీవితంలో అలవాటుగా మార్చుకున్నారని తెలియజేశారు. కళాశాలకు చెందిన భౌతిక శాస్త్ర అధ్యాపకులు ఆదివిష్ణు , విద్యార్థులకు పలు రకాల యోగాసనాలను నేర్పించారు.ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ , అధ్యాపకులు, ఆంజనేయులు, శ్రవణ్, బిక్షమయ్య, మనోహర్, మహేష్, జగన్నాథం, శైలజ, భార్గవి తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి పాటుపడతాం..



**–కేంద్ర మంత్రి బండి,ఎమ్మెల్యే కవ్వంపల్లి పునరుద్ఘాటన...**

**శంకరపట్నం:జూన్21(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

రాజకీయాలకు అతీతంగా మానకొండూర్ నియోజవర్గ అభివృద్ధికి పాటుపడతానని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు,కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పునరుద్ఘాటించారు.శనివారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలోని రూ.75 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డును వారిద్దరు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల వరకే రాజకీయాలను పరిమితం చేయాలని,అభివృద్ధికి రాజకీయాలు అడ్డం కాకూడదన్నారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని చెప్పారు.ఎలాంటి భేషజాలకు పోకుండా అభివృద్ధికి పాటుపడతానని ఆయన చెప్పారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లితో కలిసి అభివృద్ధికి పాటుపడతానని ఆయన చెప్పారు.ఇప్పటికే కొన్ని అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.గన్నేరువరం – కరీంనగర్ మధ్య దూరభారాన్ని తగ్గించేందుకు మానేరుపై బ్రిడ్జి నిర్మించే విషయమై కేంద్ర రోడ్డు రవాణా రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి కోరినట్టు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఢిల్లీ వచ్చినప్పుడు కూడా సదరు మంత్రిని కలిశామని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కె.శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, పంచాయతీరాజ్ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ మంజుల భార్గవి,ఓఈ సురేందర్ రెడ్డి,గ్రామ కార్యదర్శి శ్రీకాంత్,తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్,పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, కుంట రాజేందర్ రెడ్డి,కొత్త తిరుపతిరెడ్డి,బుధారపు శ్రీనివాస్,ఎస్.కొండల్ రావు, చింతల లక్ష్మారెడ్డి,గంకిడి లక్ష్మారెడ్డి,గొట్టెముక్కుల సంపత్ రెడ్డి,గుంటి భూమయ్య,పోలు రాము, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు దాటితే భయం భయం..



**గంభీరావుపేట జూన్ 21 మన వార్త ప్రతినిధి.**

మండల పరిధిలోని తొమ్మిదో వాడతో పాటు అనేక వార్డుల్లో కొన్ని నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదు. దాంతో సాయంత్రం పూట ప్రజలు బయటకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి వచ్చింది.వాన కాలం కావడంతో సాయంత్రం వేళన పాములు, తేళ్లు లాంటి విష పురుగులు బయటికి వస్తున్నాయి. రాత్రి సమయంలో వీధి దీపాలు కూడా వెలగకపోవడంతో ఇండ్ల నుండి బయటకు వెళ్లాలంటే గ్రామ ప్రజలు జంకుతున్నారు. గ్రామ కార్యదర్శికి తమ సమస్యలు చాలాసార్లు చెప్తున్నారని గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వివిధ వార్డులలో వీధి లైట్లు వేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎస్సైని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు




**శంకరపట్నం:జూన్21(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలంలో నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై శేఖర్ రెడ్డిని శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్ మాదిగ,మండల ఇంచార్జ్ అంబాల మధునయ్య మాదిగ,సీనియర్ నాయకులు రామగిరి భూమయ్య మాదిగ, మండల ఉపాధ్యక్షుడు ఆదేపు భూమయ్య మాదిగ,మండల్ నాయకుడు శనిగరపు మహేష్ మాదిగ,ఆడెపు బిక్షపతి మాదిగ,బొజ్జ లింగస్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## చోటే చోర్ కి బడే చోర్ మద్దతు హాస్యాస్పదం ఎమ్మెల్యే నాయిని




**–పాడి కౌశిక్ రెడ్డి అరెస్టుకు సిఎం రేవంత్ రెడ్డి కి ఏం సంబంధం...**

**హనుమకొండ జూన్ 21(మనవార్త ప్రతినిధి):**చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి జై తెలంగాణ నినాదం ఎత్తడం సిగ్గుచేటని ఉద్యమాల పేరుతో ప్రజలను నాడు మోసం చేసి నేడు డబ్బుల కోసం బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అన్నారు. శనివారం హనుమకొండ డీసీసీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.పాలించిన పదేళ్లలో ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారు,దేశంలో అతిపెద్ద ఫోన్ టాంపరింగ్ చేసి నిజరాజకీయ తెరలేపారని మండిపడ్డారు.దేశం కోసం పోరాడిన యోధుల మాదిరిగా చట్టాన్ని అపహాస్యం చేయడం సరికాదన్నారు.చేసిన పాపలపై అరెస్ట్ చేస్తే ఉద్యమం కార్డ్ అడ్డుపెట్టుకుని చెలరేగడం చాలా సిగ్గుచేటు అన్నారు.గతంలో ప్రజల పక్షాన నిలిచిన ప్రతిసారి అక్రమంగా అరెస్టులు చేసి జైల్లో పెడితే ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు.ఇప్పటికైనా చట్టప్రకారంగా ఈ చీడపురుగులను శిక్షించాలని అధికారులను కోరారు.మీరు చేసిన తప్పులను చట్టపరంగా చర్యలు తీసుకుంటుంటే మా ముఖ్యమంత్రి పై అక్కసు వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు.మీ పదేళ్ల పాలనకు ప్రజలకు పక్కన పెట్టిన,పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్న వచ్చిన ఇసుమంతైనా సిగ్గులేదని అన్నారు.మిగిలిన ఎంపీ లు కూడా తమ అవినీతి బహిర్గతం కావొద్దనే నెపంతో పార్టీలో ఉన్నారని ఎద్దేవాచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పసునూరి దయాకర్,పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఏకాదశి సందర్భంగా శ్రీవారికి నవ కలుశ పంచామృత అభిషేకాలు....



**–అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహెూత్సవం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం రోజు ఏకాదశిని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఆలయ అర్చక స్వాములు నవ కలుశ పంచామృత అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 5:30 లకు శ్రీవారికి తోమాల సేవ మరియు మేల్ చాట్ వస్త్ర సేవలో పట్టు వస్త్రములు సమర్పించడం జరిగింది. ఉదయం 10:30 లకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి పరిమళ భరిత పుష్ప మాలాలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి రవణాచార్యుల దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 4000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## కిడ్స్ కాన్వెంట్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా డే వేడుకలు



**వేములవాడ జూన్ 21 ( మన వార్త ప్రతినిధి ప్రవీణ్ )**

**వేములవాడ:** వేములవాడ లోని కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో అంతర్జాతీయ యోగ డే సందర్భంగా అంతర్జాతీయ యోగా డే వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ యోగ ఆసనాలు వేయడం జరిగింది యోగా చేయడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం లభిస్తుంది అని మానసిక ఒత్తిడిని తగ్గించడానికి అందరు యోగ చేయాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు యోగా గురించి వివరించడం జరిగింది నిత్యం ప్రాణాయమం చేయడం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గుతుందని అందరూ యోగా ని జీవితంలో భాగంగా చేసుకోవాలని కరస్పాండెంట్ నరాల దేవేందర్ తెలియజేశారు అలాగే విద్యార్థులు ప్రాణాయామం, ఓంకారం వంటి యోగ అభ్యాసాలను చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ దరక్షన్ వసూపియ, వ్యాయామ ఉపాధ్యాయుడు చేకూర్తి నవీన్,టీచర్స్ పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి 10వేల ఆర్థిక సాయం అందజేత



**వేములవాడ జూన్ 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

సిరిసిల్ల పట్టణం, నిరుపేద కుటుంబానికి చెందిన గూడూరి శేఖర్ గారి కుమారుడు లిమనీష్, 3సంవత్సరాలు. లివర్ జాన్డీస్ ప్రాబ్లంవల్ల లివర్ మార్పిడి చేయాలని, దీనికి 25లక్షల వరకు ఖర్చుఅవుతుందని హైదరాబాద్ అంకురా హాస్పిటల్ డాక్టర్లు తెలియ జేయడంతో దిక్కుతోచని పరిస్థితిలో అబ్బాయి తండ్రికి సంబంధించిన మిత్రులు వారి వంతు 2లక్షల వరకు సహకారం అందించారు. మీకు తోచిన సాయం అందించండి అని కోరడంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు మరియు ఇతర వాట్సాప్ గ్రూపులలో పోస్టుచేయడంతో దాతలు స్పందించి 7431 రూపాయలు అందించడంతో ట్రస్టు ద్వారా కొంతకలిపి శనివారం రోజున సిరిసిల్ల వెళ్లి బాధితుని తాత రాఘవులు గారికి చెక్కు అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ వొడ్యాల వేణు, గజ్జల శ్రీనివాస్, పొలాస రాజేందర్ గొండ ప్రసాద్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ వివేకనంద పాఠశాలలో యోగ దినోత్సవం



**వేములవాడ జూన్ 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

నేడు ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని వివేకానంద పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగ ఆసనాలు వేసి ధ్యానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగాతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరు యోగాను తమ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగా చేయడంవల్ల ఆత్మస్థైర్యం, ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని అన్నారు.

## సిసి రోడ్డు భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జూన్21, మనవార్త.**

మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలోని రెండవ అంతస్తులో నిర్మించిన సమావేశపు ప్రాంగణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మీర్పేట్ – హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని వివిధ కుల సంఘాలకు, కాలనీ సంక్షేమ సంఘాలకు సమావేశాలు నిర్వహించేందుకు చాలా ఉపయోగంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. అలాగే మల్లాపూర్ డివిజన్ పరిధిలోని,కేవల్ రెడ్డి నగర్ కాలనీలో14 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు,9.25 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజి పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, కాప్రా సర్కిల్ డీఈ రూపా, ఏఈ శ్రవంతి, జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్ వివిధ కులసంఘాల వారు, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

# యోగా భారతీయ వారసత్వ సంపద



**-వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య...**
**-వేయి స్తంభాల దేవాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొన్న ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తదితరులు...**

**హనుమకొండ జూన్ 21(మనవార్త ప్రతినిధి):** యోగా భారతీయ వారసత్వ సంపద అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.శనివారం హనుమకొండలోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో ఆయుష్, పురావస్తు,వైద్య ఆరోగ్యశాఖల ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు,యోగా గురువులు, యోగా సాధకులు,ఎన్సిసి కేడేట్లు, తదితరులు పాల్గొన్నారు.మనల్ని మనం కాపాడుకోవడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.మన పూర్వీకులు మన శరీరంలోని ప్రతి అవయవాన్ని కదిలించి ప్రసరణను మెరుగుపరిచే అద్భుతమైన యోగాను మనకు అందించారని పేర్కొన్నారు.అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ కనబరచాలని పేర్కొన్నారు.ఆరోగ్య సంరక్షణకు ప్రతి ఒక్కరూ యోగా వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు.యోగా శిక్షణకు మరిన్ని కేంద్రాల్లో అందుబాటులోకి రావాలన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎన్సిసి గ్రూప్ కమాండర్ కల్నల్, వీర్ చక్ర అవార్డు గ్రహీత సచిన్ నింబాల్కర్, హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఇతర శాఖల అధికారులు,యోగా గురువులు, సాధకులు పాల్గొన్నారు.

# మిత్రుల మధ్యలో మన వార్త జిల్లా ఇన్చార్జి జన్మదిన వేడుకలు



**వేములవాడ జూన్ 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** వేములవాడ: మన వార్త తెలుగు దినపత్రిక జిల్లా ఇన్చార్జి దెబ్బటి ప్రవీణ్ జన్మదిన వేడుకలు మిత్రుల మధ్యలో నిర్వహించుకోవడం జరిగింది దెబ్బటి ప్రవీణ్ కు షాలువా కప్పి కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు మిత్రులు తెలియజేశారు మిత్రుల మధ్యలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం తనకెంతో సంతోషంగా ఉందని మన వార్త జిల్లా ఇన్చార్జి దెబ్బటి ప్రవీణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి త్రినేత్రం రిపోర్టర్ చేకుర్తి నవీన్, బండ వేణు, హరీష్, టీ గ్యారేజ్ ప్రొప్రేటర్ ప్రవీణ్, మిత్రులు పాల్గొన్నారు.

# ఓటీటీలో దూసుకుపోతున్న చౌర్య పాఠం...




థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకున్న 'చౌర్య పాఠం' ప్రస్తుతం ఓటీటీలో దూసుకుపోతోంది. తాజా లెక్కల ప్రకారం, ఈ సినిమా 120 మిలియన్ల స్ట్రీమింగ్ నిమిషాలను అధిగమించి, డిజిటల్ ప్లాట్ఫామ్ పై సరికొత్త రికార్డ్ ను సొంతం చేసుకుంది.ఈ చిత్రంలో పెద్ద తారాగణం లేదు, భారీ సెట్స్ గానీ, కమర్షియల్ హంగామా గానీ లేదు. కానీ కథ చెప్పే శైలితోనే ప్రేక్షకులను ఆకట్టుకుంది. దర్శకుడిగా నిఖిల్ గొల్లమారి తన మొదటి ప్రయత్నంలోనే ప్రేక్షకుల మనసులను గెలుచుకున్నారు. వేదాంత్ రామ్ పాత్రలో నటించిన ఇంద్ర రామ్, ఇదే తొలి సినిమా అయినా తన నటనతో ఆకట్టుకున్నాడు. కథ దొంగతనం చుట్టూ తిరిగినా, అది వ్యక్తుల మధ్య ఉన్న విశ్వాసాన్ని, నైతికతను ఆవిష్కరిస్తూ మనసును తాకుతుంది.త్రినాధరావు నక్కిన, వి. చూడామణి నిర్మించిన ఈ చిత్రం, తెలుగు తో పాటు తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లోనూ విడుదలైంది. ఈ విధంగా అన్ని ప్రాంతాల ప్రేక్షకులకు చేరువైంది.ఈ చిత్రానికి అందించిన సంగీతం కూడా కథకు బలం చేకూర్చింది. బ్యాక్గ్రౌండ్ స్కోర్ మరింత బలాన్నిచ్చింది. సింపుల్ నరేషన్ శైలిలో, లోతైన భావోద్వేగాలతో సినిమా సాగిపోవడం కూడా ఒక ముఖ్యమైన విశేషం.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..



**- మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి...**
**జమ్మికుంట, జూన్ 21( మన వార్త ప్రతినిధి):**
దినచర్యలో భాగంగా ప్రతి ఒక్కరు ప్రతి రోజూ యోగా చేయడం ఒక అలవాటుగా మార్చుకొని, తన జీవనశైలిలో ఒక మార్పు తెచ్చుకోవచ్చని మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సి.డి.ఏం.ఏ. ఆదేశాల మేరకు 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ యోగా డే ను పట్టణంలోని గీతా మందిర్ లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ జి రాజిరెడ్డి మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మానసిక ఉల్లాసం, ప్రతి అవయవం ఉత్తేజంగా పని చేస్తుందని,యోగ చేయడం వల్ల ఎటువంటి ఒత్తిళ్లకు గురికాకుండా మానసిక, శారీరక ఉపశమనం కలుగుతుందన్నారు.యోగ చేయడానికి చిన్న, పేద్ద అనే తేడా లేదని, ప్రతి ఒక్కరు యోగాను తమ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అందరితో కలిసి యోగాలో పాల్గొని యోగ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇనస్పెక్టర్ సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సిబ్బంది ఉస్మాన్ పాషా, జ్యోతి, మంజుల, క్రాంతి లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# నేత్రదానం మహాదానం నంగునూరి సత్యనారాయణ



**గజ్వేల్ జూన్ 20 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
నేత్ర దానం మహాదానం అని గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ లయన్ నంగునూరి సత్యనారాయణ అన్నారు శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆర్యవైశ్య యువ నాయకుడు గుండ మెట్టు రాములు అకాల మరణం చెందారు ఈ విషయం తెలుసుకున్న లయన్ నంగునూరి సత్యనారాయణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుండ మెట్టు రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి అనుమతితో కంటి వైద్యుల నేతృత్వంతో కీర్తిశేషులు గుండ మెట్టు రాములు నేత్రాలు సేకరించారు ఈ సందర్భంగా లయన్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ నేత్రదానం మహాదానమని మరణించిన వారి ఒకరి నేత్రాలు మరో నలుగురికి చూపు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు పుట్టిన వారికి మరణం తప్పదు అని నేత్ర దానం,అవయవ దానం మీద అందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు కాగా అందరితో కలివిడిగా ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న గుండ మెట్టు రాములు మరణం తీరని లోటు అని స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ సహనాజ్ సమీర్,గజ్వేల్ ప్రముఖులు గుండ మెట్టు రాములు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఒక్కగానొక్క కుమారుడు అనంతలోకాలకు వెళ్లిపోయాడని కన్నీరు మున్నీరుగా విలపించిన గుండ మెట్టు రాములు కుటుంబ సభ్యులు

# మిత్రుల మధ్యలో మన వార్త జిల్లా ఇన్చార్జి జన్మదిన వేడుకలు



**వేములవాడ జూన్ 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** వేములవాడ మన వార్త తెలుగు దినపత్రిక జిల్లా ఇన్చార్జి దెబ్బటి ప్రవీణ్ జన్మదిన వేడుకలు మిత్రుల మధ్యలో నిర్వహించుకోవడం జరిగింది దెబ్బటి ప్రవీణ్ కు షాలువా కప్పి కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు మిత్రులు తెలియజేశారు మిత్రుల మధ్యలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం తనకెంతో సంతోషంగా ఉందని మన వార్త జిల్లా ఇన్చార్జి దెబ్బటి ప్రవీణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరాల అభిషేక్, గంప సతీష్, నరాల సాయి, నరాల లిఖిత్, ఆకుల మహేష్, మిత్రులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ అభిమానులకు పండుగ లాంటి వార్త..!




వరుస వాయిదాలు పడుతూ వస్తున్న సినిమాకు కొత్త రిలీజ్ డేట్ చెబితే నమ్మడం కష్టమే. అది పెద్ద హీరో సినిమా అయినా డౌట్గానే ఉంటుంది. ఇప్పుడు ఇలాంటి పరిస్థితుల్లోనే రిలీజ్ డేట్ను అనౌన్స్ చేసుకున్న చిత్రం 'హరి హర వీరమల్లు'.పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాను ఇప్పుడు జులై 24న రిలీజ్ చేస్తామని చిత్రబృందం ప్రకటించింది. గతంలో జూన్ 12న అని చెప్పినా సినిమా ఇంకా పూర్తి కాకపోవడంతో వాయిదా వేసేశారు. అయితే కొత్త డేట్ వెనుక ఆసక్తికర అంశాలు రెండు ఉన్నాయి.పవన్ కల్యాణ్ కెరీర్లో పెద్ద టర్నింగ్ పాయింట్ అంటే 'తొలి ప్రేమ' అని చెబుతారు అందరూ. ఎందుకంటే పవన్లో లవర్ బాయ్ యాంగిల్ ప్రేక్షకులకు పరిచయం చేసిన సినిమా అది. ఎన్ని ప్రేమ కథలు వచ్చినా ఆ సినిమాను బీట్ చేయవు అంటే అతిశయోక్తి కాదు. అలాంటి సినిమా జూలై 24నే వచ్చింది. 1998లో ఈ సినిమాను ఏడో నెల 24న రిలీజ్ చేశారు. అలా ఆ రోజు నుండి యూత్లో పవన్ మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. ఇప్పుడు ఆ డేట్కే 'హరి హర వీరమల్లు' తీసుకొస్తున్నారు.